విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 08, డిసెంబర్ 2022

ఆకాశమే హద్దుగా ఆర్జీఎం పాఠశాల క్రీడా దినోత్సవం

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణ శివారులోని ఆర్జీఎం అంతర్జాతీయ పాఠశాల యందు 18వ క్రీడా దినోత్సవం బుధవారం ఆకాశమే హద్దుగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల ఎండి మిద్దె శివరామ్ టార్చ్ వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ 2015 నుండి స్పోర్ట్స్ డే నిర్వహిస్తున్నామని,విద్యార్థులకు విద్య,క్రమశిక్షణ చాలా అవసరమని, క్రీడలకు కూడా సమ ప్రాధాన్యం కలిపించాలనే ఉద్దేశ్యంతో పాఠశాల సమయంలో 30శాతం క్రీడలకు కేటాయిస్తున్నామన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ గాయత్రి మాట్లాడుతూ ఆర్జీఎం ఇంటర్నేషనల్ పాఠశాలలో చదువుతో పాటు విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపుటకు, పోటీతత్త్వం పెంచుటకు ప్రతి సంవత్సరం ఇలాంటి స్పోర్ట్స్ మీట్స్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆటల పోటీలలో విజయం సాదించిన హౌసులకు, ఇతర అథ్లెట్స్ కు ముఖ్య అతిథి శివరాం చేతుల మీదుగా అవార్డు, మేడల్స్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రవి కుమార్, బోధన, బోధనేతర బృందం పాల్గొన్నారు.

జీవ సిలింద్ర నాశనితో ఎరువులు

విశాలాంధ్ర - పాములపాడు : మద్దూరు గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ పథకంలో భాగంగా రైతుల సమక్షంలో సిలింద్ర నాశనీ ఎరువుల తయారీ విధానాన్ని మండల వ్యవసాయ అధికారి పణీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి హేమ లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ వివిధ పంటల్లో నేల ద్వారా సంక్రమించు వేరు కుళ్ళు మరియు కాండముకుళ్ళో, మచ్చ తెగుళ్ల నివారణకు జీవ సిలింద్రనాశిని అయినా ట్రైకోడెర్మా విరిడి మిశ్రమం వల్ల పొలాల్లో భూసారం పెరిగి అధిక దిగుబడులు రావడానికి ఆస్కారం ఉందని వివిధ తెగులు కూడా నివారించవచ్చునని వారు తెలిపారు. అనంతరం రైతుల సమక్షంలో సిలింద్ర నాసిని ఎరువులను తయారు చేయించి పొలాల్లో వేయించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ మద్దిలేటి, అన్ని గ్రామాల ఆర్‌బికె ఇన్చార్జిలు, ఎంపీఈవోలు, గ్రామ అడ్వైజరీ బోర్డు మెంబర్లు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ లెక్కల మాస్టరై

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : కోవెలకుంట్ల పట్టణంలో నంద్యాల జిల్లా కలెక్టర్ మన్‌జీర్ జిలాని పర్యటించడం జరిగింది. ఇందులో భాగంగా జగనన్న కాలనీ పనులను పరిశీలించారు. కాలనీల లో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు. పట్టణంలోని ఉర్దూ స్కూల్ నందు 8వ తరగతి గదిలో

విద్యార్థులకు లెక్కలు చెప్పి అక్కడి విద్యార్థిని, విద్యార్థులు స్కూల్ బ్యాగ్స్, నోట్‌బుక్స్, చెక్ చేయడం జరిగింది. తర్వాత అక్కడ నాడు - నేడు కింద జరుగుతున్న పనులను, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది. కోవెలకుంట్ల తహసిల్దార్, మండల అధికారి మహబూబ్‌దౌల, వీఆర్వోలు అధికారులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉన్నా...మండల సమావేశానికి దుమ్మా !

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ఇటీవల నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి గోరుమానుపల్లి ఎంపీటీసీ పులి ప్రకాశ్ రెడ్డి దుమ్మా కొట్టడం చర్చనీయాంశంగా మారింది. ఎంపీపీ నాగవేణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్న అధికార పార్టీకి చెందిన ఎంపీటీసీ పులి మాత్రం కొలిమిగుండ్లలో ఉన్న హాజరు కాలేదు. గతంలో నిర్వహించిన సమావేశానికి ఇటీవల చేపట్టిన సమావేశానికి వరుసగా

రెండుసార్లు హాజరు కాకపోవడం వచ్చే మూడవ సమావేశానికన్న హాజరవుతారా లేదా అన్నది ఇప్పటి నుండే అందరిలో ఉత్కంఠత రేపుతున్నది.నిబంధనల ప్రకారం వరుసగా మూడు సమావేశాలకు హాజరు కాకుంటే ఎంపీటీసీపై అనర్హత వేటు పడే అవకాశం కూడా ఉంది. ఆరు నెలల కిందట జరిగినమండల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పీ చైర్మన్ సమక్షంలోనే గోరుమానుపల్లి గ్రామ పరిధిలో చేపట్టిన ఉపాధి పనులపై సంబంధిత అధికారిని పులి నిలదీశారు. ఉపాధి పనుల్లో అవినీతి ఆరోపణలే కాకుండా, సంబంధిత అధికారి ఏపీఓ తనను పిలవకుండానే ఉపాధి పనులపై పంచాయతీ తీర్మానాలు చేయించుకుంటూ ఎంపీటీసీ పదవిని అగౌరవ పరుస్తున్నాడంటు నాడు సభలో నిలదీశాడు. ఇద్దరి మధ్య మాటల తూటాలు పేలడంతో జెడ్పీ చైర్మన్ సర్ది చెప్పి ఏపీవోతో ఎంపీటీసీ పులి ప్రకాశ్ రెడ్డి కి క్షమాపణ చెప్పించారు. సభలోనే మన స్థాపానికి గురైన ఎంపీటీసీ ఆ తర్వాత నిర్వహించిన రెండు సమావేశాలకు అందుబాటులో ఉన్నహాజరు కాలేదు. ఆ అధికారి తీరుతోనే ఎంపిటిసి పులి సభలకు దుమ్మా కొడుతున్నట్లు చర్చించుకుంటున్నారు. ఇంత రచ్చ జరిగిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సంబంధిత అధికారి వివరణ అడగకపోవడంతోనే పులి సమావేశాలకు దూరంగా జరిగినట్లు మరోవైపు ఆరోపణ వినిపిస్తున్నాయి.వైసీపీనిర్వహించే సమావేశాలకు,సభలకు హాజరవుతున్న పులి మండల సర్వసభ్య సమావేశాలకు రాకపోవడం పైనే చర్చ జరుగుతున్నది.ప్రస్తుతం పులిప్రకాష్‌రెడ్డి నంద్యాలజిల్లాఎంపీటీసీలసంఘంఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు.

ఘనంగా దత్త జయంతి వేడుకలు

విశాలాంధ్ర-డోన్ : పట్టణ సమీపంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న

దత్తాత్రేయ స్వామి ఆలయంలో స్వామి వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమాలు పురోహితులు శేషావలి శర్మ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకటనాయునిపల్లి గ్రామానికి చెందిన కుశలన్న గురువు ఆధ్వర్యంలో చెక్కభజన నిర్వహించారు. చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

వివాదస్పదంగా డ్రైనేజ్ నిర్మాణం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని చిన్నబోధనం లో మురికి కాలువ

నిర్మాణ స్థలం వివాదస్పదంగా మారింది. దీంతో నంద్యాల జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసులు బుధవారం పరిశీలించి ఆ ప్రాంత ప్రజలతో చర్చించారు.తమ సొంత స్థలంలో మురికి కాలువ నిర్మాణం ఎలా చేబడుతారని ఓ టిడిపి నాయకుడు అడ్డుపడ్డాడు.గతంలో నిర్మించిన అంతర్గత మురికి కాలువను పూడ్చి వేసి దాని తర్వాత ఆ ప్రాంతంలో తమ సొంత స్థలంలో మురికి కాలువ నిర్మాణం చేపట్టడం ఎంత వరకు?సమంజసమని ఆ టిడిపి నాయకుడు అధికారులను ప్రశ్నించారు.రికార్డులను పరిశీలించి పాత కాలువను పునరుద్ధరించడంతో పాటు నూతన మురికి కాలువ నిర్మాణ పనులు కూడా చేపడుతామని జిల్లా పంచాయతీ అధికారి తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డి నాగేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు సబియా, రాజశేఖర్,ఇంజనీరింగ్ సహాయకురాలు రుక్సానా,గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి షాహిదా తదితరులు పాల్గొన్నారు.

జయహో బీసీ మహాసభ కాదు, బీసీలపై దౌర్జన్యసభ

విశాలాంధ్ర - నంద్యాల : జయహో బిసి మహాసభ కాదు, బీసీలపై దౌర్జన్యసభ



అని పెట్టుకోండి, బీసీల ద్రోహి సిఎం జగన్ అని, జగన్ బీసీలకు చేసిందేమీ లేదని, బీసీలకు ఉన్న పథకాలన్నీ రద్దు చేసింది మీరు కాదా జగన్ అని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు జంగిటి లక్ష్మీ నరసింహయాదవ్ మండిపడ్డారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎక్కడో ఒకచోట బీసీల పైన దాడి చేయిస్తున్న మంత్రులు, గత మూడు రోజుల క్రితంపుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒక బీసీ నేతపై 200 మంది గుండాలను పంపించి దాడి చేయించారని, అతన్ని మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బీసీల పట్ల వైకాపా, టీడీపీలది కపట నాటకమని, బీసీల నిజమైన నేస్తం కాంగ్రెస్ ఒక్కటేనన్నారు. వైకాపా పేరుకు 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసిందని, వీటికి విధులు, నిధులు, అధికారాలు లేవని ఆరోపించారు. వైకాపాకు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే వైకాపా అధ్యక్ష పదవి గానీ లేదా ముఖ్యమంత్రి పదవి గానీ బీసీలకు ప్రకటించాలని లక్ష్మీ నరసింహ యాదవ్ సవాల్ విసిరారు.

బాల్య వివాహాల సమస్యలపై అవగాహన

విశాలాంధ- నందికొట్కూరు : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

బుధవారం ఉన్నత విద్య కమిషన్ ఆదేశాల మేరకు మహిళా సాధికార ఆధ్వర్యం లో బాల్య వివాహాలు, వాటి సమస్యల నివారణకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీత అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సామాజిక సంస్కర్త శోభ పాల్గొని మాట్లాడుతూ బాల్య వివాహాలు, వాటి వల్ల కలిగే పరిణామాలను విద్యార్థులకు తెలియజేశారు. బాల్య వివాహాల పైన బాలికలకు సరైన అవగాహన ఉండాల్సిన పద్ధతులను తెలియజేస్తూ ప్రభుత్వం చేసే చట్టాలను సరైన రీతిలో అవగాహన చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగ కన్వీనర్ అమరావతి, చిట్టెమ్మ, ఝాన్సీ, లక్ష్మీదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర - వెలుగోడు : జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనేక సమస్యలు సంవత్సరాలనుండి ఉన్నాయని , వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమయిందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆరోపించింది.బుధవారం స్థానిక వెలుగోడు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీగా వెళ్లి రాస్తారోకో నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షులు జునైద్ బాషా మాట్లాడుతు విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు షరతులు విధిస్తూ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారన్నారు. జీవో నెం:77 రద్దు చేసి విద్యార్థులకు ఫీజులు చెల్లించడంలో అలసత్వం చూపుతున్నారని వెంటనే జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేక ప్రభుత్వ కళాశాలలో పెండింగ్ లో ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలనీ, కార్పొరేట్, ప్రయివేట్

విద్యాసంస్థలో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కళాశాల విద్యార్థులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

పేరుకే ఆదర్శం...లోపల అన్ని సమస్యలే

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మండల పరిధిలోని కోట కందుకూరు ఆదర్శ పాఠశాలకు సంబంధించిన వసతి గృహంలో విద్యార్థినిలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శ పాఠశాలల్లో అవసరమైన అన్ని వసతులు కల్పించడంతో పాటు వారికి పోషక విలువలతో కూడిన ఆహార అందిస్తున్నామని గొప్పలు చెబుతున్నా అందుకు విరుద్ధంగా మండల పరిధిలోని కోట కందుకూరు ఆదర్శ పాఠశాలకు సంబంధించిన వసతి గృహంలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. బుధవారం పాత్రికేయులు అక్కడికి వెళ్ళగా విద్యార్థినిలు తమ గోడును వెల్లబోసుకు న్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ....వసతి గృహంలో విద్యార్థినీలకు అవసరమైనన్ని నీళ్లు సరఫరా కాకపోవడంతో సమీపంలోని కస్తూరిభా వసతి గృహంలో నుంచి విద్యార్థినీలే స్వయంగా అక్కడికి వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొని ఉందన్నారు. అలాగే వసతిగృహంలో నున్న విద్యార్థినిలకు అవసరమైన మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో లేకపోవడం ముఖ్యంగా 110 మంది విద్యార్థినిలకు పది మరుగుదొడ్లు ఉండగా వాటిలో కేవలం 6 మాత్రమే పనిచేస్తున్నాయని వాటికి కూడా సక్రమంగా తలుపులు గొళ్లాలు లేవని విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మూడు గదులకు విద్యుత్ సౌకర్యం గత 4రోజుల నుంచి లేకపోవడంతో విద్యార్థినిలు చీకటి గదులలోనే నిద్రిస్తున్నామని తెలిపారు. విద్యార్థినిలకు అవసరమైన మంచాలు పూర్తిస్థాయిలో లేవన్నారు.మూడు గదులలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఎక్కడ



చదువుకోవాలో అర్థం కాక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నా మన్నారు. విద్యార్థినిలక ఇవ్వాల్సిన ఆహారము మెనూ ప్రకారం ఇవ్వకపోవడం తో పాటు ఉడికి ఉడకని అన్నం, నీళ్ల చారు, కాలి కాలని చపాతీలు, గుడ్లు ఇవ్వడం వల్ల విద్యార్థులు కడుపునిండా తినలేక అర్ధాకలితోనే చదువుకోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదర్శ వసతి గృహంలో ఇన్ని సమస్యలు విలయ తాండవం చేస్తు న్న వసతి గృహ నిర్వాహక అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించటం పట్లవిద్యార్థినిలుఅసహనంవ్యక్తంచేస్తున్నారు.నేటి విద్యార్థినిలే రేపటి పౌరులని గొప్పగా చెప్పుకోవడమే తప్ప వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించకపోవడంతో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని చెప్పకనే తప్పదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కోట కందుకూరులోని ఆదర్శవసతి గృహంలోనివిద్యార్థినిలసమస్యలుపరిష్కరించాలనివిద్యార్థినులు కోరుతున్నారు.

ఉద్యోగ,ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర - బనగానపల్లి : నవంబర్ నెల జీతాలను ఉద్యోగ, ఉపాధ్యాయులకు డిసెంబరు ఏడో తేదీ దాటిన ఇంతవరకు జమ కాలేదనీ వెంటనే ప్రభుత్వం జీతాలు చెల్లించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.మాధవ స్వామి డిమాండ్ చేశారు. బనగానపల్లె డివిజన్ కార్యాలయంలో మాధవ స్వామి మాట్లాడుతూ ఉద్యోగ ఉపా ధ్యాయులు నెల పొడవునా పనిచేసి ఒకటవ తేదీ జీతం కోసం ఎదురు చూస్తారని అయితే ఈ మధ్యకాలంలో ఒకటితో జీతాలు కనుమరుగైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట కృష్ణుడు ,జిల్లా సహాధ్యక్షులు ఎం మధు సూదన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు లింగమయ్య, రమేష్ ,ఎల్ల సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు అండగా జగన్ ప్రభుత్వం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : వెనుకబడిన కులాల వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అండగా ఉందని పడిగెపాడు గ్రామ సర్పంచ్ హసానమ్మ అన్నారు. బుధవారం విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన జయహో బీసీ సభకు హాజరయ్యారు. సభకు సర్పంచ్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామా లకు చెందిన బీసీ నాయకులు మాబుసా, నాగేంద్ర, విశ్వం, శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ దిలీప్ రాజుకు సన్మానం

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని విద్యార్థి నాయకుడి నుంచి ఒక యువనేతగా ఎదుగుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలలో పనిచేస్తూ, వైఎస్‌ఆర్సీపి విద్యార్థి నాయ కునిగా ఎదిగి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని అభ్యుదయ భావాలు కలిగిన సంస్థల్లో పనిచేస్తూ నేడు నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్గా ఎన్నికైన జూపాడుబంగ్లా గ్రామవాసి ఎంపీటీసీ కృపాకర్ కుమారుడుని బుధవారం జూపాడు బంగ్లా లోని నాయకులు వివిధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా దిలీప్ రాజు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కోసం కృషి చేయాలని అంబేద్కర్ ఆశలను సాధించాలని ఏ ఒక్కరికి ఏ సమస్య వచ్చినా ప్రతి విషయాన్ని అధికారులతో మాట్లాడి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని వారన్నారు. కచ్చితంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడుతానని నాకు ఈ అవకాశం రావడానికి ముఖ్యకారణమైనటువంటి ఎమ్మెల్యే ఆర్థర్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.. ముఖ్యంగా మండలంలోని సిద్దేశ్వరం గ్రామంలోని చెంచుల సమస్యలు వెంటనే పరిష్కరిస్తానని వారు తెలియజేశారు. గామ సర్పంచ్ మోట్టే బాలయ్య, ఎంపీటీసీ కృపాకర్, జంగాల పెద్దన్న ,వినయ్, సీపీఐ రమేష్ మరియు దళిత సంఘం నాయకులు డాక్టర్ ఎర్రన్న, మల్లయ్య,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

మరో పోరాటానికి యువకులు సిద్ధం కావాలి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : మండలంలోని స్థానిక పట్టణంలో బీసీ హాస్టల్ నందు యంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు రాజు మాదిగ విలేకరు ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ శీతాకాల పార్లమె ంటు సమావేశంలో ఎస్సీలో ఏబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ యంఆర్‌పిఎస్ మరో పోరాటానికి యువకులు విద్యాబోధకులు సిద్ధం కావా లని ఆయన పిలుపునిచ్చారు. బెంగళూరులో జనవరి 6వ తేదీన జరుగు జాతీయ సమావేశం జయప్రదంకై ఈనెల డిసెంబర్ 10వ తేదీన యంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ జిల్లాల పర్యటనలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాకు రావడం జరుగుతుంది. ఉమ్మడి కర్నూలు జిల్లా యంఆర్‌పిఎస్ సన్నాహ సభను నంద్యాల జిల్లా నుండి ప్రతి గ్రామంలో అధిక సంఖ్యలో పాల్గొని ఈసభను జయప్రదం చేయాలని కోరడమైనది. యంఎస్‌యఫ్ రాష్ట్ర నాయ కులు కత్తిఓబులేసు మాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజక వర్గ కన్వీనర్ మండ్ల రామాంజనేయులు మాదిగ,ఎమ్మార్పీఎస్ కొలిమిగుండ్ల మండల అధ్యక్షులు తోళ్ల నాగాంజనేయులు మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి సంజీవ మాదిగ. యంఆర్‌పిఎస్‌రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగుసురేష్ పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగంలో ఆశించిన దిగుబడులు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని 1వ రైతు భరోసా కేంద్రం పరిధిలో బుధవారం

వ్యవసాయ శాఖ అధికారులు పంట కోత ప్రయోగం నిర్వహించారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా కు సంబంధించి పంట కోత ప్రయోగంలో భాగంగా 5ఐ5 మీటర్లు విస్తీర్ణంలో వరి పంటను కోసి దిగుబడి అంచనా వేయడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారి ఇ సుధాకర్ తెలిపారు. ఈ ఫీల్డ్ నందు ప్రయోగాత్మకంగా దిగుబడుల అంచనా వేయగా ఒక్క ఎకరానికి 42 క్వింటాళ్ళు సరాసరి దిగుబడును అందుతున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు పి రాజేశ్వర్ రెడ్డి, సాదు శ్రీనివాసులు, మరియు ఎంపీఈఓ నాగలక్ష్మి,, మరియు ఇన్సూరెన్స్ అధికారి మురళి సిబ్బంది, రైతులు పాల్గన్నారు.

వయ్యారి భామ మొక్కలు తొలగించాలి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : రైతులు పొలాల గట్ల వెంట ఉన్న వయ్యారిభామ గడ్డి మొక్కలను తొలగించాలని మండల వ్యవసాయ అధికారి రాజేంద్ర కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వయ్యారిభామ మొక్కల ద్వారా సాగు చేసిన వివిధ రకాల పంటలకు నష్టం వాటిల్లుతుందన్నారు. పొలాల్లో పనిచేసే రైతులకు, కూలీలకు చర్మ సంబంధించిన వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు.

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర -చాగలమర్రి : నల్లమల అటవీ ప్రాంతంలోని ఎర్రచందనం చెట్లు, వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యతని చాగల మర్రి మండలం అటవీ శాఖ అధికారి కిషోర్ కుమార్ తెలియజేశారు.నంద్యాల డిఎఫ్ఓ,రుద్రవ రం రేంజర్ శ్రీపతి నాయుడు ఆదేశాల మేరకు మండలం లోని ఓజి తండా, ఎం తండా,కేపీ తండా, చెంచుగూడెం గ్రామాల్లో వన్యప్రాణుల సంరక్షణ, ఎర్రచం దనం చెట్ల నరికివేతను అరికట్టడంపై వనచైతన్య రథం ద్వారా,చిత్రప్ర దర్శన ద్వారా బుధవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పా టు చేశారు. మాట్లాడుతూ అడవికి నిప్పుపెట్టడమన ప్రాణముప్పులాంటిదన్నారు. ఎఫ్‌బిఓలు నగేష్, సుభాష్, మదన్ గోపాల్ పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణతో నైపుణ్యం పెంచుకోవాలి

విశాలాంధ్ర - పాములపాడు : మండల కేంద్రంలోని పాములపాడులో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యూత్ అండ్ అఫైర్స్ నెహ్రూ యువ కేంద్ర వారి సహకారంతో సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్య ంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణలో మహిళలు చేరి వారి జీవన నైపుణ్యాలను పెంచుకోవాలని సంస్థ అధ్యక్షుడు ఎస్.షర్ఫుద్దీన్ అలీ బుధవారం తెలిపారు. ఆయన మాట్లా డుతూ 15 సంవత్సరాల నుండి ఆపైన వయసు కలిగిన మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఒకరి మీద ఆధార పడకుండా స్వయంగా బ్రతకొచ్చున న్నారు. పాములపాడులోని చెలిమిళ్ళ రస్తాలో డిసెంబర్ నెల-2022 నుండి మార్చి-2023 వరకు జరుగుతున్న ఉచిత టైలరింగ్, ఎంబ్రాయిడరీ, వైర్ బుట్టల అల్లకం వంటి స్వయం ఉపాధి శిక్షణలలో రెండు పోస్ట్ ఫోటోలు, బయోడేటా, ఆధార్ కార్డు ,రేషన్ కార్డు, వారు చదువుకున్న సర్టిఫికెట్స్ ఏమైనా ఉంటే వాటి జిరాక్స్ కాపీలతో వచ్చి చేరాలనీ ఆయన తెలిపారు.

గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర - బనగానపల్లి: మండల పరిధిలోని పాతపాడు గ్రామంలో గడప గడప మన ప్రభుత్వ కార్యక్రమం బనగానపల్లె ఎమ్మెల్యే పాతశాల రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, సన్నల జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీ బెడుదల రామేశ్వర్ రెడ్డి, గడ్డం వెంకటేశ్వర రెడ్డి ,గడ్డం జగదీశ్వర్ రెడ్డి, ఎంపీడీవో శివరామయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ పంచాయతీరాజ్ ఏఈ వెంకట్ రమణ, వ్యవసాయ ఏఓ సుబ్బారెడ్డి, ఎంఈఓ స్వరూప రాణి గ్రామ సచివాల సిబ్బంది ప్రజలు పాల్గొనడం జరిగింది.

ఒప్పంద ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : పట్టణంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఐటీఐ కళాశాలలో ఒప్పంద ప్రాతిపదికన జూనియర్ అసిస్టెంట్,ఆఫీసు సబార్డినెట్, స్వీపర్,వాచ్మెన్ వంటి ఉద్యోగ ఖాళీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వి. సూరప్ప పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ వయోపరిమితి ప్రభుత్వం నియమించిన సడలింపునకు ఉంటుందని,దరఖాస్తులను ఈ నెల 17వ తేదీ సాయంత్రంలోగా రూ.20/- రుసుముతో అభ్యర్థులు స్వయంగా అందించాలని, అభ్యర్థులు వారి యొక్క ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో ఈనెల 20వ తేదీన డోన్ ప్రభుత్వ ఐటిఐ నందు హాజరుకావాలని,అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించగలరని విజ్ఞప్తి చేశారు.

పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయాలి

విశాలాంధ్ర - రుద్రవరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ



పథకాలు ప్రజలకు అందేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ బాలస్వామి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బుధవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సమావేశ భవనాన్ని, నూతనంగా ఏర్పాటు చేసిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. సర్వసభ్య సమావేశంలో పలువురు ప్రభుత్వ అధికారులు వారి వారి ప్రగతి నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. ముఖ్యంగా గృహ నిర్మాణ శాఖలో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను చేపట్టినా మూడు నెలలు కావస్తున్న ఇంత వరకు లబ్ధిదారులకు బిల్లులు పడలేదని సమావేశంలో సంబంధిత అధికారి చదివి వినిపించారు. ఇందుకు ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి కలుగజేసుకొని గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లులు అందకపోవడంపై జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేసి లబ్ధిదారులకు త్వరలోనే బిల్లులు అందే లా చర్యలు తీసుకుంటామన్నారు.జడ్పిటిసి మాధవి, పుట్టాలమ్మ చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, తహసిల్దార్ వెంకట శివ, ఆయా శాఖలకు చెందిన మండలాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బిజెపి పతనానికి నాంది పలకాలి

విశాలాంధ్ర - నందికొట్కూర్ : కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వానికి నాంది పలకాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి మల్లికార్జున అన్నారు. బుధవారం నందికొట్కూరు డివిజన్ జనరల్ కౌన్సిల్ జయప్రదమైన సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు అవుతున్న కార్మిక సమస్యలు గాలికి వదిలేశారని వారన్నారు . నాలుగులేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.దేశంలో మహిళల పైన విపరీతంగా అత్యాచారాలు హత్యలు జరుగుతున్న ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరేతనట్లు వ్యవహరించడం చాలా సిగ్గుచేటని వారు అన్నారు. అసంఘటిత కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని వాళ్లు వాళ్ల వృత్తిపరమైన వృత్తి చేస్తూ మరణించిన వాళ్లకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం అందడం లేదన్నారు . అనంతరం నూతన కమిటీని ప్రకటించారు నూతన కార్యవర్గం 9మందితో డివిజన్ కార్యవర్గం ప్రకటించారు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా మౌలాలి, మజీద్ మియా, ఉపాధ్యక్షుడిగా లాజరెస్, సహాయకార్యదర్శి రమేష్, కోశాధికారిగా శిరీష కమిటీ సభ్యులుగా నవీన్, సామెలు ను ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది డివిజన్ కన్వీనర్ మర్రి స్వామి జిల్లా కోశాధికారి తిరుపాలు మహిళా సంఘం నాయకురాలు చూరిబీ మరియు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

వైసీపీకి పతనం తప్పదు

విశాలాంధ్ర - ప్యాపిలి : ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి

వచ్చి ప్రజలను నిలువునా మోసం చేస్తున్న వైసీపీకి పతనం తప్పదని డోన్ నియోజకవర్గ ఇన్చార్జి ధర్మవరం. సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో బీసీ కాలనీలో ఇదేమి కర్మ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి రాగానే విపరీతంగా నిత్యావసర సరుకులు ధరలు పెరిగాయని సామాన్య మానవుని జీవితం చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ప్రభుత్వ పథకాలన్నటికీ ఏదో కొసరు పెట్టి వాటిని తొలగిస్తున్నారని విమర్శించారు. కావున రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాఘవేంద్ర గౌడ్, ఎర్రగుంట పల్లె వెంకటేశ్వర్ రెడ్డి, గొల్ల రామ్మోహన, గండికోట సుబ్బయ్య, సుంకయ్య, గండికోట పెద్ద రామాంజనేయులు, నాగేంద్ర, టి డి పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన జీవన శైలిని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర - రుద్రవరం : విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థులు జీవనశైలిని అలవర్చుకోవాలని మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో ఫిట్ ఇండియా అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పరీక్షను నిర్వహించారు. అనంతరం విద్యార్థుల జీవన శైలిపై ఆయన మాట్లాడుతూ విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు చురుకైన జీవన శైలిని అలవర్చుకుంటే ఆరోగ్యకరమైన వాతావరణంలో నివసించగలమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్, కిరణ్ కుమార్, సతీష్, అనురాధలు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - ఆస్పరి : వైసీపీ మూడున్నర ఏళ్ల పాలనలో రాష్ట్రం అప్పులతో కూరుకు పోయిందని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని ఆలూరు ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని శంకరబండ, చిరుమాను దొడ్డి, హాలిగేర గ్రామాలలో మండల కన్వీనర్ పరమారెడ్డి ఆధ్వర్యంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రా నికి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ పది అంశాలతో కూడిన కరపత్రాలని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ వైసీపీ పాలనతో రాష్ట్రం అదోగతి పాలైందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గంలో ప్రధానమైనటువంటి రైతు సమస్య వేదావతి ప్రాజెక్టును 8 టీఎంసీల సామర్థ్యంతో పూర్తి చేయడమే తమ లక్ష్యమన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు నిరుద్యోగ సమస్య, నిత్యవసర ధరలు, మద్యపానం, ఇసుక మాఫియా, తాగునీటి సమస్య, కరెంటు సమస్య, వంటల గిట్టుబాటు ధరలు, నిలకడలేని పాలన తదితర అంశాలపై ప్రజలకు వివరించారు. సింగిల్ విండో మాజీ చైర్మన్ నౌనేపాటి చౌదరి, మాజీ డైరెక్టర్ కృష్ణ యాదవ్, మాజీ ఎంపీపీ వెంకటేష్, ముత్యాలరెడ్డి, నాగేంద్ర, రాజ్ కుమార్ మహానంది, సోమలింగ, సుదర్శనం, ఎంపీటీసీలు నరసప్ప, రహితుల్లా, మాజీ ఎంపిటిసిలు జేమ్స్, రామాంజనేయులు, మాజీ వైస్ చైర్మన్ సాలీ సాహెబ్, మాజీ కన్వీనర్లు శ్రీనివాసులు గౌడ్, ఎస్ తిమ్మన్న, ఉచ్చిరప్ప యాదవ్, గోవిందు, కరెంటు లక్ష్మన్న, వెంకటేష్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి

విశాలాంధ్ర - కర్నూలు అర్బన్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.సోమన్న పిలుపునిచ్చారు. బుధవారం కళాశాల నూతన కమిటీ ఏర్పాటులో భాగంగా మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులకి ఇప్పటికే అడ్మిషన్లు చాలా లేట్ అయ్యాయని,ప్రభుత్వ డిగ్రీ కళా శాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని,డిగ్రీ విద్యను నాశనం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం నాలుగు సంవత్స రాల కొనసాగించి విద్యను పూర్తిగా కాశాయికరణ చేస్తున్నారని దానిని మనందరం కలిసి పోరాటం చేసి పూర్తిగా వ్యతిరేకంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐ ఎస్ఎఫ్ నగర అధ్యక్ష,కార్యదర్శులు వెంకటేష్, మునిస్వామి, కోశాధికారి అశోక్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల నూతన కమిటీ ఎన్నిక : సమావేశం అనంతరం కళాశాల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శి వెంకటేష్, మునిస్వామిలు తెలిపారు. అధ్యక్ష్యులు వెంకటేష్, కార్య దర్శిగా మాబాషాఆఫీస్ బేరర్స్‌గా కృష్ణ,అమర్నాథ్,రవీంద్ర,శాంతిరాజ్, నవీన్, శ్రీనివాసులులతోపాటు29మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

స్త్రీల రక్షణ కొరకు ఉన్న చట్టాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : స్త్రీల రక్షణ కొరకు ఉన్న చట్టాలను స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ జడ్జి శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ నుండి గాయత్రి ఎస్టేట్ వరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల పై హింస, వివక్ష, వ్యతిరేకతను నిర్మూలించే జిల్లా స్థాయి అవగాహన ర్యాలీని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ జడ్జి శ్రీనివాసులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో అంగన్వాడీ వర్కర్లు తెలుగు తల్లి వేషధారణ, రక్షకభటుల వేషధారణలు సందర్శకులను ఆకర్షించాయి. మహిళలపై హింస వద్దు-సురక్షిత సమంజసం అనే బ్యానర్ పైన అతిథులు ప్రజలు సంతకాలు చేశారు. గాయత్రి ఎస్టేట్ దగ్గర వెళ్లిన ర్యాలీ మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. అనంతరం హాజరైన జడ్జిగారు ప్రతిజ్ఞ చేయించారు.జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ జడ్జి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నవంబరు 25 నుండి డిసెంబర్ 10 వరకు మహిళల పై హింస, వివక్ష, వ్యతిరేకతను నిర్మూలించే అవగాహన కార్యక్రమలు జిల్లాలో పాటు మండలాల్లో కూడ నిర్వహించుకుంటున్నాం అన్నారు. స్త్రీలకు ఏలాంటి ఆటంకము కలిగిన న్యాయవ్యవస్థ ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు.ఐసిడిఎస్ పిడి కుమారి మాట్లాడుతూ ఈకార్యక్రమాలు మండల మరియు గ్రామస్థాయిలో కూడా నిర్వహించుకుంటున్నా మన్నారు. పాఠశాలలో మరియు కళాశాలలో కూడ అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. మహిళలు మరియు పిల్లలకు పోషకాహారంపై అవగాహన, మహిళల ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు మండల అధికారులతో మరియు సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని నిర్వహించు కుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమము లో ఐసిడిఎస్ పిడి కుమారి, డాక్టర్ మాధవి శ్యామల, జిల్లా విద్యాశాఖ అధికారి రంగారెడ్డి, కార్మిక శాఖ డిసిఎల్ వెంకటేశ్వర్లు, సిడిపిఓలు,అంగన్వాడీ వర్కర్లు, ఆశ వర్కర్లు, ఎన్‌సిసి. క్యాడేట్స్, మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం పథకం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని కర్నూల్ డివిజనల్ అభివృద్ధి అధికారి బాలకృష్ణ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. మండల కేంద్రమైన క్రిష్ణగిరి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందించే భోజనం మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో నాడు నేడు పనులకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ అధికారుల సమావేశంలో పాల్గొని త్వరగా పనులు పూర్తి చేయాలని వారికి తెలిపారు. అనంతరం మండల పరిధిలోని టీ. గోకుల పాడు గ్రామానికి వెళ్లి సచివాలయాన్ని, అంగన్వాడి సెంటర్ ను ఆయన పరిశీలించారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో సేవ సర్వేస్, స్థిర అభివృద్ధి లక్ష్యాల మీద ,ఆయుష్మాన్ భారత్ సర్వేలపై వారితో మాట్లాడడం జరిగిందన్నారు. అధికారులు బాధ్యతగా పనిచేసినప్పుడు లక్ష్యాలను సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ కుమార్ కృష్ణగిరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనిజ కుమారి తదితరులు పాల్గొన్నారు.

దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : దీర్ఘకాలి కంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్టీయూ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సంఘం పిలుపు మేరకు కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ఎస్టీయూ ధర్నా నిర్వహించారు. నాయకులు మాట్లాడు తూ దీర్ఘకాలికంగా అపరి ష్కృతంగా ఉన్న విద్యారంగా,ఉపాధ్యాయ సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని జిల్లా అధ్యక్షుడు ఎస్.గోకారి,ప్రధాన కార్యదర్శి టి.కే జనార్ధన్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సి.నాగరాజు,రాష్ట్ర కార్యదర్శి దేవా ప్రసన్నరాజులు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు గడిచిందని, నేటి ముఖ్యమంత్రి ఆనాటి ప్రతిపక్ష నేత వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్రలో గల్లి గల్లిన మేము అధికారంలోకి వస్తే ఒకవారంలో సిపిఎస్‌ను రద్దు చేస్తామని, ఎన్నికల మేనిఫెసో లో చేర్చి,పిఆర్సిడిఏలను సకాలంలో చెల్లిస్తామని హామీ ఇచ్చి,రాష్ట్రంలో ఉన్న 13 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక,పెన్షనర్ల ఓట్లను గంపగుత్తగా వేయించు కొని అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరములైనప్పటికీ వారంలో రద్దు చేస్తా మన్న సిపిఎస్‌ను రద్దు చేయకపోగా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రాజస్థాన్, ఛత్తీస్గఢ్, పంజాబ్, ఝార్కండ్ రాష్ట్రాలు సి.పి.ఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేస్తున్నాయన్నారు.అక్కడ సాధ్యమైనది ఇక్కడ ఎందుకు సాధ్యం కాదని విమర్శించారు.నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టి సుమారుగా 6 లక్షల బడుగు బలహీన దళిత విద్యార్థులు బడికి దూరమయ్యే విధంగా చేసిందన్నారు. పీఆర్సీ ఉద్యమం సందర్భంగా 34వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తామని ప్రగల్భాలు పలికి, తర్వాత 11వేలని, చివరికి 6వేల పదోన్నతులు మాత్రమే కాగితాల మీద కల్పించి 2 నెలలు అయిం దన్నారు. పోస్టింగ్ ఆర్డర్లు ఇంతవరకు ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే రాష్ట్ర సంఘ నాయకులతో చర్చలు జరిపి పరిష్కరించాలని లేనిపక్షంలో డిసెంబర్ 20వ తేదీన విజయవాడలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక కార్యదర్శి రామ్ మోహన్ రెడ్డి సీనియర్ నాయకులు రమేష్,షఫీ,బసవరాజు, నాగరాజు, వెంకటేశ్వర్లు,వీర చంద్ర యాదవ్ ,విక్టర్,నాగరాజు,రాముడు,సుధీర్ పాల్గొన్నారు.

యోగ అభివృద్ధికి సహకారం అందిస్తా

విశాలాంధ్ర - కర్నూలు హాస్పెటల్ : ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా యోగ అభివృద్ధికి నిరంతరం రాష్ట్ర క్రీడా శాఖ నుండి సహాయ సహకారాలు అందజేస్తామని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా నగరంలోని అవుట్డోర్ స్టేడియం నందు రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి నేతృత్వంలో యోగాభివృద్ధికి సహకరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన ఎండి మాట్లాడుతూ త్వరలో క్రీడా శాఖ ఆధ్వర్యంలో యోగ శాప్ లీగ్‌తో పాటు యోగ శిక్షణ కేంద్రా లను ఏర్పాటు చేస్తానన్నారు. అవినాష్ శెట్టి మాట్లాడుతూ రాష్ట్ర క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఈఎంఆర్ఎస్ జాతీయ స్థాయి పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

యువకుడి ప్రాణాలు కాపాడిన కిమ్స్ వైద్యులు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పెద్ద వయసులో ఉన్నవారికి గుండెపోటు రావడం సర్వసాధారణం. కానీ, ఇప్పుడు అతి చిన్నవయసు వారికీ గుండె సమస్యలు కనిపిస్తున్నాయి. కేవలం 20 ఏళ్ల వయసులోనే ఎక్కువగా సిగరెట్లు కాల్చడం వల్ల రకరకాల సమస్యలతో చివరకు గుండెపోటుకు గురైన యువకుడి ప్రాణాలను కర్నూలు కిమ్స్ ఆస్పత్రి వైద్యులు కాపాడారు. బుధవారం ఈ కేసు వివరాలను కిమ్స్ హాస్పిటల్ కర్నూలుకు చెందిన కార్డియాలజిస్ట్ డాక్టర్ చింతా రాజ్ కుమార్ వెల్లడించారు. నంద్యాల జిల్లా ఆత్మకూరుకు చెందిన 20 ఏళ్ల ఏసురత్నం డ్రైవర్ పని చేస్తున్నాడు. అతడు తీవ్రమైన ఛాతీ నొప్పితో ఆస్పత్రికి వచ్చాడని తెలిపారు. ముందుగా ఈసీజీ, 2డీ ఎకో, అనంతరం యాంజియోగ్రామ్ లాంటి పరీక్షలు చేసిన తర్వాత.. అతడి గుండెకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాల్లో బ్లాకులు ఏర్పడినట్లు తేలింది. అత్యవసర పరిస్థితులలో స్టెంట్ వేయాల్సి రావడంతో ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా ఈ శస్త్రచికిత్స చేశామన్నారు. ఇప్పుడు పూర్తిగా కోలుకోవడంతో డిశ్చార్జి చేశాం. ప్రస్తుతం అతడు సాధారణ జీవితాన్ని కొనసాగిస్తున్నాడు. చిన్న వయసులో గుండె పోటు రావడం చాలా అరుదు. కానీ ఈ రోగి తక్కువ వయసులోనే గుండెపోటు రావడం జరిగింది. ఇందుకు ప్రధాన కారణం సిగరెట్లు కాల్చడం. రోజుకు దాదాపు 20 సిగరెట్ల వరకు కాల్చేవాడు. దీంతో అతనికి చెడు కొలెస్టరాల్ రక్తంలో ఎక్కువగా ఉన్నదని తేలింది. భవిష్యత్తులోనూ ఈ రోగి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ధూమపానం పూర్తిగా మానేయాలి, దాంతోపాటు జీవితాంతం మందులు వాడాల్సి ఉంటుంది. వైద్యుల సలహాలను పాటించాలి" అని చెప్పారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - మంత్రాలయం : జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ,బీసీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు థామస్,మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు ఎస్.ఈరేష్ కోరారు .బుధవారం పాత్రి కేయులతో మాట్లాడు తూ జిల్లాలో ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న వార్డెన్,వంట మనిషి,అటెండర్,వాచ్ మెన్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. 2016లో పెంచిన మెస్ చార్జీలు ఇంతవరకు కూడా పెంచ లేదని, పెరిగిన ధరలతో సమానంగా మెస్ చార్జీలు పెంచాలని, గత ఆరు నెలలుగా పెండింగులో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు చెల్లించాలని, అనేక మంది వార్డెన్లు బయట అప్పులు చేసి సంక్షేమ వసతి గృహాలు నడుపుతున్నారని తెలిపారు.జిల్లా అధికారులు తక్షణమే హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు లేనిపక్షంలో హాస్టళ్లను సందర్శించి విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి వీరేష్, రవి నాయక్, ముని, లక్ష్మిరెడ్డి,తేజ తదితరులు పాల్గొన్నారు.

జనవరి 8న జాతీయస్థాయి ఆధునిక నృత్య పోటీలు

విశాలాంధ్ర - (కర్నూల్ ఎడ్యుకేషన్) : ఎస్వి సుబ్బారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 21వ జాతీయస్థాయి సాంస్కృతిక మేళాలో భాగంగా జనవరి 8న జాతీయస్థాయి ఆధునిక నృత్య పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్వి సుబ్బా రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్ రెడ్డి,అధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. సబ్ జూనియర్స్,జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో సోలో, డ్యూయెట్, గ్రూప్స్ విభాగాల నుండి ఈ పోటీలు నిర్వహించబడతాయని పేర్లు నమోదు కొరకు వెంకటరమణ కాలనీ మొదటి లైన్ లో ఉన్న నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో సంప్రదించవచ్చని, ఇతర ప్రాంతాల వారు 9396861308 నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని లేదా మెయిల్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

ఘనంగా దత్తజయంతి

విశాలాంధ్ర-దేవనకొండ : మండల పరిధిలోని నేలతలమర్రి గ్రామంలో ఘనంగా దత్త జయంతి వేడుకలు గ్రామస్తులు నిర్వహించారు. జయంతి సందర్భంగా అన్నదాన కార్య క్రమం నిర్వహించి,ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం సాయిబాబా ప్రతిమని పల్లకిలో గ్రామం లోని పూర వీదుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఆదోని రూరల్

వెల్దుర్తిలో

పత్తికొండలో

ఎమ్మిగనూరులో

కోడుమూరులో

దేవనకొండ రూరల్‌లో

ఆస్పరిలో

విశాలాంధ్ర- పత్తికొండ : అధిక వర్షాలు, నకిలీ విత్తనాల వల్ల పంట నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో కాలినడక పాదయాత్ర కరపత్రాలను పి.రామచంద్రయ్య చేతుల మీదుగా విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో సరైన వర్షాలు కురవక, అక్టోబర్ నెలలో ఎడతెరిపి లేకుండా కురిసిన అధిక వర్షాలకు రైతులు వేసిన పంటలు చేతికి రాక తీవ్రంగా నష్టపోవడం జరిగిందని,పంట నష్టపోయిన రైతు లకు ఎకరాకు 60వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ కర్నూలు జిల్లాలో ఈనెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు నాలుగు బృందాలుగా ఏర్పడి కాలినడక పాదయాత్ర చేపట్టడం జరుగు తుందని, పార్టీల కతీతంగా రైతులందరూ పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కారక్రమంలో సీపీఐ మండల కార్య దర్శి డి.రాజా సాహెబ్, తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, సీపీఐ మండల సహాయ కార్యదర్శి రంగన్న, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య, నాయకులు మాదన్న, పులికొండ, నాగేంద్ర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఈ ఏడాదిలో అధిక,వర్షాలు,నకిలీ విత్తనాలతో వ్యవసాయ రంగం కుదేలవుతుందని ప్రభుత్వం విచారణ చేపట్టి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గిడ్డయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఏఐవైఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ రెడ్డి, జిల్లా సమితి సభ్యుడు వీరేష్, పట్టణ కార్యదర్శి సుదర్శన్ మాట్లాడుతూ కరువు కాటకాలను దృష్టిలో పెట్టుకుని సిపిఐ,రైతు సంఘం ఆధ్వర్యంలో నిరంతర ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు.గతంలో కన్నా ఈ ఏడాది ఎరువులు,కలుపు కూలీలు, విత్తనాల ధరలు అధికమవడంతో రైతు భరించలేని భారాన్ని మూటకట్టుకున్నాడని ప్రభుత్వము ఆదుకోకపోతే రైతు దివాళి తీసే పరిస్థితులు దాపురించిందని హెచ్చరిం చారు. పత్తి సాగులో నకిలీ విత్తనాలతో పాటు గులాబి రంగు పురుగు,కాయ తొలిచుపురుగు,కుళ్ళు తెగులు వంటివి అధికమ య్యాయని గత్యంతరం లేని స్థితిలో అధిక కూలీలు వెచ్చించి కనీస పెట్టుబడులకి దిగుబడులు రాలేదని తెలియజేశారు. ఉల్లి రైతు పరిస్థితి కొస్తే ఉల్లి సాగుతో రైతు కంటతడే రూ,,600 మించని ధరలు పలకడంతో ఉల్లి రైతుబింబెత్తుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలు,ఎంపీలు,మంత్రులు ఏనాడైనా పంట సాగును పరిశీలించారా.. వారికి అక్రమ సంపాదనపైన ఉన్నంత శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కరించడంలో ఉండు ఉంటే బాగుండునని ఎద్దేవా చేశారు. దిగుబడులను రైతు భరోసా కేంద్రాల్లో కొంటామని చెప్పిన అధికార పార్టీ ఎక్కడుందని రైతులు ఆదాయాన్ని ఐదేళ్లలోపు రెట్టింపు చేస్తామన్న కేంద్ర పాలకులు ఎక్కడున్నారని మండిపడ్డారు. మిరప,పత్తి,ఉల్లి వంటి పంటలకు రూ,,60 వేలు, సజ్జలు, జొన్నలు,కొర్రలు వంటి పంటలకు రూ,, 40వేలు పంట నష్ట పరిహారం ఇవ్వాలని ఈనెల16నుండి 20తేది వరకు ఆదోని నుండి ఆస్పరి,దేవరకొండ,కోడుమూరు, కర్నూలు చేరుకుని కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కాలినడక పాదయాత్రలో చేపడుతున్నమని ప్రజా సంఘాలు వివిధ రాజకీయ పార్టీలు సంఘీభావం తెలపాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ సహాయ కార్యదర్శి విజయ్, రైస్ సంఘం నియోజకవర్గం కార్యదర్శి ఎల్లప్ప, నాయకులు భరత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు సాబీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- కోడుమూరు : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రాష్ట్రాలలోని రైతులను ఆదుకోవడంలో విఫలమయ్యాయని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కె జగన్నాథం అన్నారు. పట్టణంలో బుధవారం సీపీఐ మండల కార్యదర్శి బి రాజు అధ్యక్షతన ఏపీ రైతు సంఘం నియోజకవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే జగన్నాథం,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి కృష్ణ హాజరైయ్యారు. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రైతుల పట్ల ఏమాత్రం జాలిలేదని ప్రతి యేటా రైతులు అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలియజేశారు.రైతన్నకు అనేక బాధలు ఉన్నాయని,ఒకపక్క బ్యాంకుల వారు అప్పులు తీర్చాలని,పెట్టుబడికి తీసుకున్న రుణంపై వడ్డీల మీద వడ్డీ వేసి రైతన్నలను అప్పులు కట్టాలని వేధిస్తున్నారని తెలిపారు.ఈ ఏడాది కర్నూలు జిల్లాలలో ప్రతి మండల కేంద్రాలలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పంటల పరిశీలన చేశామని తెలిపారు. ఖరీఫ్ సీజన్లో పండించిన పత్తి,మిరప, ఆముధాలు ఉల్లిగడ్డ, టమేటా తదితర పంటలన్నీ నాశనమయ్యాయని, రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, పాలకులు రైతుల కష్టాలను పట్టించుకోకుండా,ఎక్కడ కూడా పంటల పరిశీలన చేసి నివేదికలు తయారు చేయలేదని,ఈ విషయాల పైన తాము ఈనెల అధికారులకు, పాలక ప్రభుత్వాలకు కనువిప్పు కలిగే విధంగా 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు రైతుల రక్షణకై "కర్నూలు జిల్లా కాలినడక యాత్ర "కార్యక్రమం చేపడుతున్నామని చెప్పారు.జిల్లా నాయకత్వం బృందం నాలుగు భాగాలుగా విడిపోయి, జిల్లా నలుమూలల నుండి అన్ని మండలాలలోని గ్రామాల రైతులను కలుస్తూ వారి కష్టాలను తెలుసుకుంటూ పర్యటిస్తారని పేర్కొన్నారు.నాలుగు ప్రాంతాల నుంచి కదిలిన రైతు రక్షణకై కాలినడక యాత్ర కోడుమూరు పట్టణానికి యాత్ర ఈనెల 18న చేరుకుంటుందని,ఇక్కడ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.అనంతరం ఇక్కడి నుండి 20న కర్నూలు కలెక్టరేట్ కార్యాలయంకు చేరుకొని అక్కడ మహాధర్నా నిర్వహిస్తామని,ధర్నాకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పాల్గొంటారని తెలిపారు.ఈ కాలినడక యాత్ర,బహిరంగ సభ, కర్నూలు కలెక్టరేట్ ధర్నాలో రైతులు,ప్రజా సంఘాలు,ప్రతిపక్షాలు, మిత్రపక్షాలు అందరూ పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

నియోజకవర్గస్థాయి నూతన కమిటీ ఎన్నిక : ఏపీ రైతు సంఘం కోడుమూరు నియోజకవర్గ కార్యదర్శిగా గోరంట్ల మదును, అధ్యక్షులుగా గొల్ల రాజు, ఉపాధ్యక్షులుగా,వర్కూరు కోలాయిల రాముడు,సహాయ ఉపాధ్యక్షులుగా బోయ నాగరాజు,సహాయ కార్యదర్శిగా గొల్ల వెంకటేశ్వర్లు,చిన్న బజారి,కమిటీ సభ్యులుగా గొల్ల మల్లన్న,సుంకన్న లను ఎన్నుకున్నారు. నాగరాజు, కృష్ణ,చిన్న బజారి, ప్రభాకరు,గొల్ల రాజు,గొల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - వెల్దుర్తి : రైతు రక్షణ కాలినడక యాత్ర జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ ఎన్ రసూల్ డిమాండ్ చేశారు. బుధవారం పంట నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16 నుంచి 20 వరకు జరిగే పాదయాత్ర జయప్రదం చేయాలని కోరుతూ వెల్దుర్తి మండల కేంద్రంలో కరపత్రాలు విడుదల చేశారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ఎన్ రసూల్. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కి లెనిన్ బాబు. సీపీఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ. క్రిష్ణగిరి మండల సహాయ కార్యదర్శి జె రవి మోహన్. సీపీఐ పట్టణ కార్యదర్శి గిరి. రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు బాలరాజు ,మాధవ్ కృష్ణ ,పట్టణ సహాయ కార్యదర్శి చిన్న మాధులు, డి రాజు తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

విశాలాంధ్ర - మంత్రాలయం : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని మాధవరం చెక్పోస్ట్ దగ్గర ఎక్సైజ్ పోలీసులు తనకి నిర్వహించి అక్రమంగా తరలిస్తున్న మద్యంను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై సోమశేఖర్, చంద్రశేఖర్‌లు తెలిపారు. బుధవారం కోసిగి మండలం దొడ్డిబెలగల్ గ్రామానికి చెందిన ఎం అనిల్ కుమార్ కరాటక 9మద్యం బాక్సులను పల్సర్ బైక్ పై తీసుకువస్తుండగా సమాచారం అందుకున్న చెక్ పోస్టు వద్ద సెబ్ పోలీసులు ఎం.అనిల్ కుమార్ నుండి 864 టెట్రా ఒరిజినల్ ప్యాకెట్లను పట్టుకొని వారిని అరెస్టు చేశారు.నిందితున్న రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై సోమశేఖర్ ,ఎస్సై చంద్రమోహన్,హెడ్ కానిస్టేబుల్ గోపాల్,రబ్బాని తెలిపారు.

దత్తాత్రేయ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-మద్దికెర : మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని సాయి నగర్ కాలనీలో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం నందు దత్తాత్రేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం స్వామివారికి ఉదయం నుండే గణపతి పూజ, పంచామృతాభిషేకం, అష్టోత్తర పుష్పార్చన,మహా మంగళహారతి పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ నిర్వాహకులు విజయ్ రెడ్డి,గాంధీ, మల్లికార్జున,దేవేంద్ర,రవికుమార్,భక్తాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండలంలోని వివిధ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీపీ శ్రీవిద్య అధికారులను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో వెంకటరమణప్ప ఆధ్వర్యంలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2023-24 అనే అంశంపై ఉపాధి హామీ పథకం సిబ్బందికి, వెలుగు ఆనిమేట్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ శ్రీ విద్య హాజంయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీలు అభివృద్ధి చెందితేనే మండలం అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే మండలంలో వలసలను అరికట్టేందుకు ఉపాధి సిబ్బంది ఉపాధి పనులకు సంబంధించి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. మండల అభివృద్ధికి అధికారులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, ఏఈ సాయికుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఏపీవో రామన్న, ఏపీఎం మహేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వెలుగు ఆనిమేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు సంరక్షణ పై అవగాహన

విశాలాంధ్ర - మద్దికెర : ప్రతి మహిళా సురక్షితంగా కాన్పు అవుతూ తల్లి,బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే సలహాలు పాటించాలని ప్రభుత్వ వైద్యాధికారి నాగేష్ సూచించారు.బుధవారం మద్దికెర గ్రామంలోని మూడవ సచివాలయ పరిధిలోని గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వ్యాధి నిరోధక టీకాలు వేశారు.ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలకు, బిడ్డలు తప్పకుండా వ్యాధినిరధక టీకాలు వేయించుకోవాలని,గర్భవతులు ఐరన్ పుష్కలంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు.ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలన్నారు.కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రులలోనే కావాలని సూచించారు.వ్యక్తి గత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.రక్త హీనత,ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్,108 సేవలు,వై యస్ ఆర్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ లో లభించే ఆరోగ్య సేవలపై అవగాహన కలిగించారు. హెల్త్ సూపర్వైజర్ సూర్యనారాయణ,హెల్త్ ప్రొవైడర్ అంజలి,ఆరోగ్య కార్య కర్తలు సువర్ణ, పద్మ,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.